**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 04 ఏప్రిల్, 2022.**

# అరెస్టులకు ఖండన

పెట్రోలు, డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరల పెంపుకు వ్యతిరేకంగా విజయవాడలో నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. రాష్ట్రవ్యాపితంగా అధిక ధరలకు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలు, ధర్నాలలో పాల్గొన్న వేలాది మంది ప్రజలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ అభినందిస్తున్నది. ఈ ఉద్యమాన్ని కొనసాగించవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలు, విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఈ సందర్భంగా విజయవాడలో ధరలను నియంత్రించాలని కోరుతూ శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి. హెచ్.బాబూరావు, వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, డి.కాశీనాథ్, కార్పొరేటర్ బి.సత్యబాబులతో సహా 47మందిని అరెస్టు చేసి గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రజా సమస్యలపై నిరసన తెలియజేస్తున్న వారిని అక్రమ అరెస్టులు చేయడం గర్హనీయం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల సేవలో మునిగితేలుతూ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయి. ధరల పెంపుతో ప్రజలను దోపిడీ చేసే విధానాలకు తెరతీస్తున్నాయి. ప్రభుత్వాలు ఇకనైనా ఈ దుర్మార్గ వైఖరిని మానుకుని ప్రజలపై భారాలు తగ్గించే చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. లేని యెడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి